# మానవవాదుల ప్రకటన

మేము మానవ వాదులం
మానవ జీవన సంక్షేమమే ముఖ్యమని
భావించుతున్న వాళ్ళం

కులమతాలు బోధించే
అసమానతలను బూటకపు విలువలను
మేం వ్యతిరేకిస్తున్నాం

ప్రజాస్వామిక విలువలపట్ల
మానవహక్కుల సాధనపట్ల
అపార గౌరవం ఆకాంక్షా మాకున్నాయి

మానవ ప్రగతిని నిర్దేశించే
సైన్సును మేము ప్రచారం చేస్తాను

సమతుల్యతగల ప్రకృతి పరిరక్షణకు
పాటు పడతాం

అభిప్రాయ వైవిధ్యమే తప్ప
సహజీవన వైరుధ్యం ఎవరితోనూ లేదని
మెరుగైన సమాజ నిర్మాణమే మా లక్ష్యమని
భారత రాజ్యాంగం ప్రవచించిన
ఆర్టికల్ 51 ఎ(హెచ్ ) సాక్షిగా
మా నిశ్చయాన్ని ప్రకటిస్తున్నాం!